క్లుప్తంగా

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని సీఎంకు లేఖ

భువనగిరిటౌన్ : భువనగిరిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గురువారం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లేఖ రాశారు. కాలేజీ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తుందన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు.

అనుమతులు లేని వెంచర్‌పై చర్య తీసుకోవాలి

మోత్కూరు : పట్టణంలోని రిజిస్ట్రేషన్ ఆఫీస్ పక్కన అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్ నిర్వాహకులపై చర్య తీసుకోవాలని అఖిలపక్షం నాయకులు బయ్యని రాజు, అవిశెట్టి అవిలుమల్లు, పోచం సోమయ్య, సజ్జనం మనోహర్, ఉయ్యాల అంజయ్యలు డిమాండ్ చేశారు. అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్‌లో చేపట్టిన కల్వర్టుల నిర్మాణంతో సుమారు 40 ఎకరాల వ్యవసాయ భూమి కిలో మీటర్ మేర వరద నీరు చేరిందని, వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే బాటలు నీట మునిగి పోయాయని గురువారం కమిషనర్‌కు శ్రీకాంత్ విన్నవించారు. కమిషన్ ఆయా ప్రాంతాలను పరిశీలించి అక్రమ వెంచర్ నిర్వాహకులకు నోటీసులు ఇచ్చి వెంచర్‌ను బ్లాక్ లిస్టులో పెడతామని తెలిపారు.

రాచకాలువ పరిశీలన

భువనగిరిటౌన్ : భువనగిరి పరిధిలోని రాచ కాలువను గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నబోయిన ఆంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల కారణంగా ఇబ్బందులు ఏర్పడితే మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్‌కు కాల్ చేయాలన్నారు.

బీటీరోడ్డు వేయాలి



రోడ్డును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరి : మండలంలోని కుర్మగూడం-మన్నెవారిపంపు గ్రామాల మధ్య బీటీ రోడ్డు వేయాలని సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ అన్నారు. గురువారం మండలంలోని హన్మాపురం గ్రామ సమీపంలోని కుర్మగూడెం రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డంతా బురదమయంగా మారడంతో ఇబ్బందులు తలెత్తుతున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మోటే ఎల్లయ్య, రైతులు గోపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, లింగారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చంద్రయ్య, పోచిరెడ్డి, గణేష్, అశోక్, యాదయ్య, కొండల్, రాములు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామంలోని 8వ వార్డులో నిర్మించిన సీసీరోడ్డుపై వర్షపునీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని గురువారం కాలనీ వాసులు ఎంపీడీఓ జి.జలేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణలోపం వల్ల సరైన లెవలింగ్ పాటించ పోవడంతో రోడ్డు మధ్యలో నీరు నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు, సురేందర్, జానాచారి, మచ్చ సంతోష్, మంగమ్మ, స్వామి, శివ, విష్ణు, నవీన్, రాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో డీసీఎం దగ్ధం



దగ్ధమైన డీసీఎం

భువనగిరి: షార్ట్ సర్క్యూట్‌తో డీసీఎం దగ్ధమైన ఘటన భువనగిరి మండలంలోని తుక్కాపురం గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు.. తుక్కాపురం గ్రామానికి చెందిన కడారి వెంకటేష్‌యాదవ్ డీసీఎం నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం రాత్రి 9గంటల సమయంలో గ్రామంలోని ప్రభుత ఉన్నత పాఠశాల సమీపంలో డీసీఎం పార్కింగ్ చేసి ఇంటికి వెళ్లాడు. అర్ధరాత్రి సమయంలో డీసీఎం నుంచి మంటలు రావడంతో స్థానికులు గమనించి విషయాన్ని వెంకటేష్‌కు తెలియజేశారు. వెంటనే స్థానికులతో కలిసి వాటర్ పైపు ద్వారా మంటలర్పారే ప్రయత్నం చేశాడు. అప్పటికే డీసీఎం ముందు భాగం, క్యాబిన్ పూర్తిగా కాలిపోయాయి. సుమారు రూ.8 లక్షల వరకు నష్టం జరిగినట్లు బాధితుడు పేర్కొన్నాడు. ఈ ఘటనపై గురువారం భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

విద్యార్థినికి అభినందన

బీబీనగర్ : మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామ పరిధిలో గల గురుకుల మహిళా డిగ్రీ సైనిక్ కళాశాలకు చెందిన విద్యార్థిని గుగులోతు మమత చైనాలోని నిర్వహించనున్న స్టాఫ్ బాల్ క్రీడా పోటీలకు ఎంపికైంది. మమతను కళాశాల ప్రిన్సిపల్ పాండురంగ శర్మ, పలువురు ఉపాధ్యాయులు గురువారం అభినందించారు

వాన తగ్గినా.. వరద తగ్గలే..

- నిండుకుండలా చెరువులు.. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు
- పలుచోట్ల నీటమునిగిన పంటలు
- చిత్తడిగా మారిన రహదారులు
- జలమయమైన లోతట్టు ప్రాంతాలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



భూదాన్‌పోచంపల్లి : ఉధృతంగా ప్రవహిస్తున్న చిన్నేరువాగు



రాజాపేట : నెమిల- సోమారం కల్వర్టుపై ఉధృతంగా ప్రవహిస్తున్న వరద



మోత్కూరు ప్రధాన రహదారిపై నిలిచిన వర్షపు నీరు



యాదగిరిగుట్ట రూరల్: చొల్లేరు-మర్రిగూడెం గ్రామాల మధ్య ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు



ఆలేరురూరల్ : శారాజీపేట వాగును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్, తహసీల్దార్

భువనగిరి : మండల వ్యాప్తంగా గురువారం కురిసిన వర్షానికి పలు చెరువులు నిండి అలుగు పోస్తున్నాయి. పట్టణంలో 9 ఇళ్లు, మండలంలో 15 ఇళ్లు పాక్షికంగా ధ్వంసమైనట్లు అధికారులు తెలిపారు. మండలంలోని కూనూరు, అనాజీపురం గ్రామ చెరువులు అలుగు పోస్తున్నాయి. కూనూరు వద్ద భువనగిరి-మోత్కూర్ ప్రధానన రహదారి పై కూలిన చెట్టుతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎంపీటీసీ శివానంద్ చెట్టును జేసీబీతో తొలగించారు. మండలంలోని వడపర్తి గ్రామ పరిధిలో రాచకాల్వ ద్వారా వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో గ్రామంలోని కత్వ అలుగుపోస్తుండడంతో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు వచ్చి తిలకిస్తున్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మూసీతో పాటు, వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. గురువారం మండలంలోని జూలూరు-రుద్రవెల్లి గ్రామాల మధ్య ఉన్న లోలెవల్ బ్రిడ్జి పైనుంచి మూసీ ఉధృతంగా ప్రవహించింది. దీంతో మండలం నుంచి బీబీనగర్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. శివారెడ్డి గూడెం-దంతూర్ గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి పై నుంచి చిన్నేరు పొంగి ప్రవహించడంతో ఈ మార్గంలో రాకపోకలు బందయ్యాయి. అలాగే పోచంపల్లి, రేవనపల్లి, ముక్తాపూర్, పెద్దరావులపల్లి, ఇంద్రియాల చెరువులు నిండి అలుగుపోస్తున్నాయి. జూలూరులో సుమారు 20 ఎకరాలకు పైగా వరిచేన్లు నీటమునిగాయి. మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లిలో మందుల రాములు, గుర్రం నాగేశ్, పోచంపల్లిలో గోరుగంటి రమేశ్ ఇళ్లుపాక్షికంగా ధ్వంసమయ్యాయి. చౌటుప్పల్ ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి, తహసీల్దార్ వీరాబాయి, చౌటుప్పల్ ఏసీపీ మొగులయ్య, సీఐ మహేశ్, ఎస్ఐ విక్రమ్‌రెడ్డి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి పలు వాగులను సందర్శించారు.

మోటకొండూరు : మోటకొండూరులోని పెద్దవాగు, కాటేపల్లిలోని బిక్కేరు, అమ్మనబోలు-గొలనుకొండలోని ఆలేరు పెద్దవాగు, కొండాపురం-కాల్వపల్లి, చాడ-చందపల్లి గ్రామాల వాగులు గురువారం ఉప్పొంగి పారుతున్నాయి. పోలీసు సిబ్బంది వాగులకు ఇరువైపుల బారీకేడ్లను ఏర్పాటు చేసి రాకపోకలు నిలిపివేశారు. అమ్మనబోలు ఉన్నత పాఠశాల జలమయమైంది. సికింద్రనగర్ గ్రామంలో నన్నెమియ్య ఇల్లు పాక్షికంగా కూలిపోయింది.

బీబీనగర్ : మండలంలోని రుద్రవెల్లి గ్రామ శివారులోని మూసీ వంతెన పైనుంచి గురువారం వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. రావిపాడు తండా వద్ద చినేటి వాగు పైనుంచి వరద నీరు ప్రవహిస్తుండడంతో అధికారులు రాకపోకలను నిలిపివేశారు. లక్ష్మీదేవి గ్రామంలో బునాదిగాని కాల్వకు గండిపడడంతో వరద నీరు గ్రామంలోకి వచ్చి చేరింది. చిన్న రావులపల్లిలో పంట పొలాలు నీట మునిగాయి. రామగుండ్ల తండాలో ఒక ఇల్లు కూలింది. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి దీపక్ తివారీ నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ ఆంజనేయులు ఎంపీడీఓ శ్రీవాణి ఎస్సై యుగంధర్ ఉన్నారు .

వలిగొండ : మండలంలోని సంగెం వద్ద గల భీమలింగం కత్వ వద్ద గురువారం మూసీ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో బొల్లెపల్లి - సంగెం గ్రామాల మధ్య వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చౌటుప్పల్ ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి వాగును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని మల్లేపల్లి ఊర చెరువు కట్టకు గండిపడడంతో నీరంతా దిగువకు పారింది. దీంతో సుమారు 50 ఎకరాల పంటపొలాలు నీట మునిగాయి. చెరువును చౌటుప్పల్ ఏసీపీ మొగులయ్య పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద వలిగొండ - భువనగిరి ప్రధాన రహదారిపై చెట్టు కూలడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పలు గ్రామాల్లో ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని తహసీల్దార్ గణేష్ నాయక్ తెలిపారు.

పోశమ్మ చెరువుకు గండి

తుర్కపల్లి: మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలోని పోశమ్మ చెరువుకు గురువారం గండి పడింది. విషయం తెలుసుకున్న మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ ఉమాదేవిలు కట్టను పరిశీలించి కట్టకు పడిన గండిని పూడ్చి వేయించారు. అదేవిధంగా చిన్నలక్ష్మపూర్, ధర్మారం గ్రామాల్లోని చెరువులను పరిశీలించారు.

యాదగిరిగుట్ట: పట్టణంలోని తోపుగాని చెరువు, గండి చెరువు నిండి అలుగు పోస్తున్నాయి. గురువారం ఉదయం భారీ వర్షం కురువడంతో పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. యాదగిరిపల్లిలో పంట పొలాలు పూర్తిగా నీట మునిగాయి. బస్టాండ్ సమీపంలో ఉన్న నల్లచెరువులోకి వర్షం నీరు చేరుతున్నాయి.

అడ్డగూడూరు : మండలంలోని బిక్కరు, మూసీ వాగులు గురువారం ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ధర్మారం గ్రామ చెరువు అలుగు పోస్తుడటంతో లక్ష్మీదేవికాల్వ-ధర్మారం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వేల్దేవిగ్రామం నుంచి చౌల్ల గూడెం వద్దగల లోలెవల్ బ్రిడ్జి వద్ద పెద్ద ఎత్తున్న వరద రావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మండల కేంద్రం నుంచి గోవిందాపురం వెళ్లే ప్రధాన రోడ్డుపై గల లోలెవల్ బ్రిడ్జిపై నుంచి నక్కలవాగు ఉధృతంగా ప్రవహించడంతో ప్రయాణికులు బైక్‌లతో వాగు దాటే ప్రయత్నం చేసే క్రమంలో వాగులో బైక్ కొట్టుకుపోతుండగా స్థానికులు వారిని కాపాడి బైక్‌ను సైతం బయటకు తీశారు. కంచనపల్లికి చెందిన భాషబోయిన చంద్రయ్య, ఎల్లమ్మకు ఇళ్లు కూలిపోయాయి. చిర్రగూడరు, మానాయికుంటలో 3 ఇళ్ల చొప్పున గోవిదాపురంలో 2 ఇళ్లు దెబ్బతిన్నాయని తహసీల్దార్ దశరథ తెలిపారు.

రాజాపేట : మండలంలోని నెమిల, దూదివెంకటాపురం, పాట్టిమర్రి, పారుపల్లి, కుర్రారం వాగులు గురువారం ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. జాల చెర్వు అలుగుపోస్తోంది. తహసీల్దార్ రవికుమార్, ఎస్ఐ సుధాకర్‌రెడ్డిలు సిబ్బందితో కలిసి దూదివెంకటాపురం, పాట్టిమర్రి, నెమిల, దోసల వాగు, జాల కల్వర్టు వద్ద బారీకేడ్లను ఏర్పాటు చేశారు. రఘునాథపురం, దూదివెంకటాపురం గ్రామాల మధ్యలో రోడ్డుపై అడ్డంగా పడిపోయిన చెట్టను పోలీస్ సిబ్బంది తొలగించారు.

కూలిన ఇళ్ల పరిశీలన

మండలంలోని చల్లూరులో సిర్ర ప్రతాప్‌రెడ్డి, బ్రహ్మచారిలకు చెందిన ఇళ్లు పూర్తిగా కూలిపోయాయని తహసిల్దార్ రవికుమార్ గురువారం తెలిపారు. అదేవిధంగా మండలంలో 8 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. ఈ ఎస్ఐ సుధాకర్‌రెడ్డిలతో కూలిపోయిన ఇళ్లు పరిశీలించి వారికి తాత్కాలిక వసతిని కల్పించారు. మదర్‌డెయిరీ డైరెక్టర్ అర్కాల గాల్‌రెడ్డిలు ఆర్థికసాయం అందజేశారు. రఘునాథపురం గ్రామానికి చెందిన బల్ల నాగభూషణం ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని చొల్లేరు-మర్రిగూడెం గ్రామాల మధ్య ఉన్న లో లెవల్ కాజ్‌వే పై నుంచి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో బారీ కేడ్లను ఏర్పాటు చేసి రాకపోకలను బంద్ చేశారు. మండలంలోని పలు చెరువులు అలుగు పోస్తున్నాయి. బాహుపేట గ్రామానికి వెళ్లే రైల్వే అండర్ పాస్ బ్రిడ్జీ క్రింద వరద నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

గుండాల: మండలంలోని మాసాన్‌పల్లి, నూనెగూడెం, సుద్దాల, వస్తాకొండూర్ గ్రామాల గురువారం అలుగు పోస్తున్నాయి. నూనెగూడెం, గంగాపురం గ్రామాల బ్రిడ్జిల పై నుంచి వరద ప్రవహిస్తుండడంతో కల్వర్టులు తెగిపోయి ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. తహసీల్దార్ జి.జ్యోతి, ఎస్ఐ యాకన్నలు వాగులను పరిశీలించి పలు సూచనలు చేశారు. వర్షాలకు పలు గ్రామాల్లోని ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి.

ఆలేరురూరల్ : మండల పరిధిలోని మంతపురి, బాహదూర్‌పేట, శారాజీపేట, కొలనుపాక రత్నాల వాగు, గొలనుకొండ ఇతర గ్రామాల్లో వాగులను గురువారం అడిషనల్ కలెక్టర్ దీపక్‌తివారీ, డీసీపీ రాజేష్‌చంద్ర, తహసీల్దార్ రామకృష్ణలు పరిశీలించారు. వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పలు ప్రాంతాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. ఆలేరు - కొలనుపాక మధ్యలో ఉన్న లో లెవల్ బ్రిడ్జిపై దాదాపు 3ఫీట్ల ఎత్తులో వరద పారుతుంది. ఆలేరు పట్టణంలోని 11, 12 వార్డులు, రంగనాయక వీధి, కుమ్మరివాడ, బీసీ కాలనీలు నీటమునిగాయి. గురుకల పాఠశాలలో వరద నీరు వచ్చి చేరింది. బాహదూర్‌పేటలో డొక్కల కుంట పూర్తిగా నిండిపోవడంతో కుంటకు పైన ఉన్న రైతు వస్పరి ఐలయ్య ఉన్న 3ఎకరాలు వరి, సంగి మైసయ్యకు చెందిన 4 ఎకరాలు పత్తి పంట పూర్తిగా నీట మునిగిపోయింది.

ఆత్మకూరు(ఎం): మండలవ్యాప్తంగా గురువారం 78.8 ఎంఎం వర్షాపాతం నమోదయ్యిందని అధికారులు తెలిపారు. మండల పరిధిలో బిక్కేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. బిక్కేరు సమీప గ్రామాలకు రాకపోకలు బందయ్యాయి. మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిసరాలకు వర్షం నీరు చేరంది.

జలమయంగా మారిన మోత్కూరు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ఎస్‌బీఐ నుంచి పాత బస్టాండ్ వరకు గురువారం కురిసిన వర్షానికి జలమయమైంది. ప్రధాన రహదారి చెరువును తలపించింది. చిన్న పిల్లల ఆస్పత్రికి వెళ్లేవారు పోలీసులు సహకారంతో ఆస్పత్రికి వెళ్లారు. మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి వరద నీటిని పరిశీలించి. జేసీబీతో తవ్వించి స్థానిక పెద్ద చెరువులోకి వరద నీటిని మళ్లించారు. మోత్కూరు పెద్ద చెరువు అలుగు వద్ద రంధ్రం పడడంతో ప్లాస్టిక్ స్టూల్ నిలబెట్టి హెచ్చరిక చేశారు. మోత్కూరు బిక్కేరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో గజ ఈతగాళ్లను, రోప్ పార్టీ, స్థానిక పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఏఆర్ ఏసీపీ మధన్ మోహన్ బందోబస్తును పరిశీలించారు. సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వెనుక భాగంలో ఏర్పాటు చేసిన వెంచర్ కారణంగా సుమారు 40 ఎకరాల్లో పంట పొలాలు, ఇందిరానగర్ ప్రాంతం జలమయమైంది. మండలంలో మూడు పాత ఇళ్లు కూలి పోయాయని తహసీల్దార్ షేక్ అహ్మద్ తెలిపారు. పాడిచేడు గ్రామంలో గోగుల శివయ్య, గూడపూరి నర్సయ్య ఇంటిని సర్పంచ్ పేలపూడి మధు పరిశీలించారు.

బొమ్మలరామారం : మండలంలోని షామీర్ పేట్ వాగు గురువారం ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో మండలంలోని బండకాడిపల్లి-మునీరాబాద్ గ్రామాల మధ్య, హాజీపూర్-మాచన్‌పల్లి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. తిమ్మాపూర్‌లోని గూడెం చెరువు, తిమ్మప్ప చెరువులు అలుగు పోస్తున్నాయి. రంగాపూర్ చెరువు కట్టను తహసీల్దార్ రు పద్మ సుందరి, ఎంఆర్ఐ వెంకట్ రెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి ,కానిస్టేబుల్ జనార్దన్‌లు పరిశీలించారు. మండలవ్యాప్తంగా 6 ఇళ్లు పాక్షికంగా రెండు ఇళ్లు పూర్తిగా కూలిపోయాయని రెవెన్యూ అధికారులు తెలిపారు.

చౌటుప్పల్ : గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని పలు చెరువులు గురువారం అలుగుపోస్తున్నాయి. పంట పొలాల్లో వర్షపు నీటితో నిండాయి. మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో రైతు కొనసం రాంరెడ్డికి చెందిన రెండు ఆవులు విద్యుదాఘాతానికి మృతిచెందాయి. పలు గ్రామాలకు వెళ్లే రోడ్లపై వరద ప్రవహిస్తుండడంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.



భూదాన్‌పోచంపల్లి : జూలూరులో నీట మునిగిన వరి పొలాలు



మోత్కూరు : నీట మునిగిన పత్తి చేను



బీబీనగర్ : చిన్న రావులపల్లిలో పంట పొలాల మీదుగా ప్రవహిస్తున్న వరద



ఆలేరురూరల్ : బహదూర్‌పేటలో నీట మునిగిన పంట పొలాలు



చౌటుప్పల్ : జైకేసారంలో పంట పొలాల్లో నిలిచిన వర్షపు నీరు



గుండాల: పోలీస్ స్టేషన్ ఆవరణలో నిలిచిన నీరు



బొమ్మలరామారం : బండకాడిపల్లి-మునీరాబాద్ మధ్య రాకపోకలు నిలిపివేసిన అధికారులు



భువనగిరి : భువనగిరి-మోత్కూర్ ప్రధాన రహదారిపై కూలిన చెట్టు



తుర్కపల్లి : పోషమ్మ చెరువుకు పడిన గండి



ఆత్మకూరు(ఎం): ఉధృతంగా ప్రవహిస్తున్న బిక్కేరు వాగు



యాదగిరిగుట్ట: అలుగుపోస్తున్న తోపుగాని చెరువు



మోత్కూర్‌లోని ఓ ఇంటిలో నిలిచిన వర్షపు నీరు

మూడోసారి అధికారం బీఆర్‌ఎస్‌దే

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ గెలిచి మూడో సారి అధికారంలోకి వస్తుందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. తుర్కపల్లి మండలం గంధమల్ల పరిధిలో గల ఇందిరానగర్ గ్రామ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు చికొటి కిషన్, మాజీ వార్డు సభ్యులు చింతకింది నర్సింహులు, సీనియర్ నాయకులు మోర శ్రీనివాస్‌లు గురువారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణాలో అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న ఏకై క ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు. బీజేపీ తమ ఉనికి కోసం ప్రజలను మభ్యపెడుతుందన్నారు. ప్రతి సంక్షేమ పథకాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లేందుకు బీఆర్‌ఎస్ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మాజీ ఎంపీపీ గజం ఉప్పలయ్య, సర్పంచ్ పరమేష్‌యాదవ్, ఎంపీటీసీ నర్సింహులు, ఇందిరా నగర్ గ్రామశాఖ అధ్యక్షుడు ప్రేమ్‌సాగర్, ఉపసర్పంచ్ భాస్కర్, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, పాలసంఘం చైర్మన్ నాగేష్, గంధమల్ల అధ్యక్షుడు అశోక్ పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి కేంద్రం పెద్దపీట



ప్రధానమంత్రి ప్రసంగాన్ని వీక్షిస్తున్న బీజేపీ నాయకులు, రైతులు

చౌటుప్పల్ : వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనూరి వీరారెడ్డి అన్నారు. భారత్ బ్రాండ్ పేరుతో రైతులకు సరఫరా చేయనున్న ఎరువుల కేంద్రాలను గురువారం రాజస్థాన్ రాష్ట్రంలో ప్రారంభించిన సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు రైతులతో కలిసి మోదీ ప్రసంగాన్ని టీవీలో తిలకించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, వెంకటేశం, భిక్షమాచారి, బత్తుల జంగయ్య, జంగయ్య, ప్రతాప్‌రెడ్డి, యాదయ్య, గోవర్ధన్‌రెడ్డి, ఐలయ్య, మహేందర్ రెడ్డి, రంగయ్య, సురేష్, కృష్ణ, అశోక్ పాల్గొన్నారు.

మోత్కూరు : ప్రధాని నరేంద్ర మోదీ 1.25 లక్షల ప్రధానమంత్రి కృషి సమృద్ధి కేంద్రాలను ప్రారంభించే కార్యక్రమాన్ని మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని బాలాజీ ఫర్టిలైజర్ దుకాణంలో బీజేపీ నాయకులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బయ్యని రాజు, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, నాయకులు సజ్జనం మనోహర్, మరాటి అంజయ్య,పోచం సోమయ్య, పంజాల శ్రీను, గూదె మధుసూదన్, రాదారపు మల్లేష్, నర్సింగ్, గణేష్, రవి, గిరిబాబు పాల్గొన్నారు.

ఈత కొడుతూ నిరసన



నీట మునిగిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద ఈత కొడుతూ నిరసన తెలుపుతున్న నాయకులు

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో వర్షాలకు నీట మునిగిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు స్విమ్మింగ్ పూల్‌ను తలపిస్తున్నాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య గురువారం ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. పేద ప్రజలు ఇలాంటి ఇళ్లలో ఎలా నివాసముంటారో స్థానిక ఎమ్మెల్యే చెప్పాలన్నారు. వంగపల్లిలో కట్టిన ఇళ్లను చూస్తే సీఎం కేసీఆర్ పరిపాలన ఎంత అధ్వానంగా ఉందో తెలుస్తుందన్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో నీటిలో మునిగిన ఇళ్ల వద్ద వంగపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈత కొడుతూ వినూత్నంగా నిరసన తెలియజేశారు. వెంటనే మరో చోట పేద ప్రజలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కాలనీల పరిశీలన

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ పరిధిలో దెబ్బతిన్న రహదారులను, జలమయంగా మారిన కాలనీలను గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్‌ను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, సిబ్బంది మోహన్, విక్రమ్, శ్రవణ్‌కుమార్ ఉన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఆత్మకూరు(ఎం) : వర్షాలు విస్తృతంగా కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ ఏసీపీ మొగులయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వీరుల చెరువును పరిశీలించిన అనంతరం మాట్లాడారు. నీటి ప్రవాహ ఉధృతి ఎక్కువగా ఉన్నందున చేపల వేట, సెల్ఫీలు తీసుకోవడం ప్రమాదకరమని తెలిపారు. బిక్కేరు వాగు పరిసర గ్రామాల ప్రజలు వరద ఉధృతి తగ్గుముఖం పట్టే వరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ బి. యాదగిరి, ఎస్ఐ దొమ్మేటి నాగరాజు, ఎంపీఓ పద్మావతి ఉన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

చౌటుప్పల్ : కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ అన్నారు. గురువారం మున్సిపాలిటీ, మండల, గ్రామ మహిళా అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కీలకపాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో అబ్బాస్‌బేగం, డిల్లీ చంద్రకళ, స్వరూప, లత, అండాలు, శోభ, ధనలక్ష్మి, రాజేశ్వరి, పారిజాత, జరీనా, షాహిన్, ధనమ్మ, సుధ, జ్యోతి, సంగీత ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

రామన్నపేట : మండలకేంద్రంలోని ఎస్సీకాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కాలనీలో డ్రెయి నేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని వెంటనే కాలనీలో డ్రెయినేజీ నిర్మించాలని డిమాండ్ చేశారు.

దూసరి సత్తయ్యకు నివాళి

ఆలేరురూరల్ : మండలంలోని గుండ్లగుడెం గ్రామంలో దూసరి సత్తయ్య వర్ధంతి సభను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీ ఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ , జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు, నర్సింహులు, ఎంఏ.ఇక్బాల్, జూకంటి పౌల్, రమేష్, శంకరయ్య, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, మురళి, విప్లవ్, రంజిత్ శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

బట్కీరి కృష్ణకు..

భువనగిరి : మాజీ ఎమ్మెల్యే బట్కీరి కృష్ణ వర్ధంతిని గురువారం కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అమర వీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్షుడు మల్లెల శ్రీకాంత్, వీరయ్య, బర్ల బిక్షం, సిద్దులు, అనిల్, చిన్నం రాజు, సత్తయ్య పాల్గొన్నారు.

కేంద్ర నిధులు పక్కదారి పట్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

ఆత్మకూరు(ఎం): కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, రాష్ట్ర నాయకుడు బొట్టు అబ్బయ్య, జిల్లా నాయకుడు బొబ్బల ఇంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాతి భిక్షపతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వారు పరిశీలించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోదీ లైవ్ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో కాశీనాథ్, సోలిపురం నర్సిరెడ్డి, బండారు సత్యనారాయణరెడ్డి, పిక్క పరుశరాములు, మద్దెల బాల నర్సయ్య, పరకాల రాంబాబు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని 13వ వార్డుకు చెందిన ఆకుల బాలమణికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ ప్రధానకార్యదర్శి గునిగంటి మల్లేశ్‌గౌడ్, వార్డు అధ్యక్షుడు పెంటయ్య, కిరణ్, గుండు ప్రవీణ్, రాజశేఖర్, ప్రభాకర్, రాఘవేందర్, చెరుకు భాను, శివ పాల్గొన్నారు.